నమస్తే తెలంగాణ

# ఇంజినీరింగ్ స్టాఫ్ కళాశాలతో ఒప్పందం..




ఇంజినీరింగ్ స్టాఫ్ కళాశాల డైరెక్టర్‌తో ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న మల్లారెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ అశోక్

మేడ్చల్, సెప్టెంబర్ 15 : గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మ గూడలోని మల్లారెడ్డి కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్, ఇంజినీరింగ్ స్టాఫ్ కళాశాలతో ఒప్పందం చేసుకుంది. శుక్రవారం కళాశాల వేదికగా స్టాఫ్ కళాశాల డైరెక్టర్ రామేశ్వర్‌రావు, స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్ ఒప్పందపత్రాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్ మాట్లాడుతూ కొత్త ఆవిష్కరణలు, పరిశోధన, నైపుణ్యాభివృద్ధికి ఈ ఒప్పందం ఊతమిస్తుందన్నారు. విద్యార్థులకు వివిధ అంశాలపై శిక్షణ కార్యక్రమాలను ఇంజినీరింగ్ స్టాఫ్ కళాశాల నిర్వహిస్తుందని తెలిపారు. కళాశాల డైరెక్టర్ సుధీర్‌రెడ్డి, ఇంజినీరింగ్ స్టాఫ్ కళాశాల ఎఫ్‌డీపీ హెచ్‌వోడీ సాయికిశోర్, డీన్‌లు, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

సాక్షి

# ఎమ్మార్‌సీఈ-ఇంజినీరింగ్ స్టాఫ్ కళాశాల ఒప్పందం




**మేడ్చల్‌రూరల్:** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధి మైసమ్మగూడలోని ఎమ్మార్‌సీఈ కళాశాల శుక్రవారం ఇంజినీరింగ్ స్టాఫ్ కళాశాలతో పలు అంశాల్లో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అశోక్, స్టాఫ్ కళాశాల డైరెక్టర్ రామేశ్వర్‌రావు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేసి మార్చుకున్నారు. అంతకుముందు ఇంజినీర్స్ డే సందర్భంగా విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎమ్మార్‌సీఈ డైరెక్టర్ సుధీర్‌రెడ్డి అధ్యాపకులు పాల్గొన్నారు.

16/09/2023 | Hyderabad(Medchal) | Page : 15
Source : https://epaper.sakshi.com/